

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలి

**తలకొండపల్లి జనవరి 29: ప్రభాతవార్త;** తలకొం డపల్లి మండల కేంద్రంలో ఫిబ్రవరి 2 నుండి నిర్వహించే లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్స వాల కార్యక్రమానికి విచ్చేయాలని కోరుతూ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావుని బుధవారం కలిసి బ్రహ్మోత్స వాల ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. అదేవిధంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారిని ఆహ్వానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మ నరసిం హ, బోల్ల యాదగిరి, పురుషోత్తం, ఆలయ కమిటీ సభ్యులు మకానికేశవులు, బర్కం పాపయ్య, బ్యా గారి రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు

### వాహనాల తనిఖీలో 23మందిపై కేసులు

**తాండూరు, జనవరి 29, ప్రభాతవార్త :** మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు తప్పవంటూ తాండూరు పట్టణ సిఐ సంతోష్‌కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆదేశాల మేంకు బుధవారం తాండూరులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పట్టణంలోని చైతన్య కళాశాల సమీపంతో పాటు వివిధ కళాశాల సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో 18ఏళ్ల లోపు వాహనాలు నడిపిస్తున్న 23మందితో పాటు వాహనాలు అందించిన యజమానులు, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేశారు. ఈతనిఖీలలో వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు అయిన వారిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామని సీఐ సంతోష్‌కుమార్ మీడియాకు తెలిపారు.


పోలీసులు సీజ్ చేసిన వాహనాలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్

## మొగిలిగిద్ద గ్రామానికి మహర్దశ

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. 31న ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 29 :** ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎంతో ఘన చరిత్ర కలిగిన మొగిలిగిద్ద గ్రామ ప్రభుత్వ పాఠశాల 150వ వార్షికోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 31న సాయంత్రం 4 గంటలకు మొగిలిగిద్ద వస్తున్నారని మొగిలిగిద్ద గ్రామ అభివృద్ధిలో ఇదొక మహర్దశ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొగిలిగిద్ద గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ఆరు మండలాల అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అధికారికంగా ఖరారైం దని అన్నారు. మొగిలిగిద్దలో ప్రభుత్వ పాఠశాల 50వ వార్షికోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి వస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ఎలాంటి ప్రణాళిక చర్యలు తీసుకోవాలో ఇదివరకే జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు, తదితరులతో చర్చించడం జరిగిందన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్అలీఖాన్ బాబర్, పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, జంగ నర్సింహ్మా యాదవ్, రాజు, గూడ వీరేశం, హరినాథ్ రెడ్డి, ఆగీర్ రవికుమార్ గుప్త, గ్రామ పెద్దలు హన్మారి వెంకటయ్య, శ్యాంసుందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ సాదిక్, పూర్వ విద్యార్థి ఖాదర్‌గోరి, సీనియర్ నాయకులు రఘునాయక్, యువ నాయకుడు జాంగారి రవి, నలమోని శ్రీధర్, సీతారాం, ప్రకాశ్, సుక్యానాయక్, అంబటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మిమోసపోవద్దు

### రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్


బిజెపి జెండాను ఆవిష్కరించిన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్,చేవెళ్ల ఎమ్మెల్యే కెఎస్ రత్నం

**చేవెళ్ళ, జనవరి 29, ప్రభాతవార్త** రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంను నమ్మి మోసపోవద్దని, రైతులను నమ్మించి మోసం చేస్తుందని ఓబిసి మోర్చా జాతీయ అద్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బుదవవారం చేవెళ్ల మండల కేంద్రంలోని షాబాద్ చౌరస్తాలో బిజెపి జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబిసి మోర్చా జాతీయ అద్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెల్లాల్సిన భాద్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. 2029 ఎన్నికలే లక్ష్యంగా బిజెపి ముందుకు సాగుతుందన్నారు. పది సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి అవినీతి లేకుండా 25 లక్షల కోట్ల రూపాయలు పిఎంకిసాన్ కింద రైతుల ఖాతాలో వేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రలో సిఎం రెవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ప్రభుత్వ భూములను తనఖా పెట్టి పబ్బం కడుపుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతు భరోసా పేరుతో రైతులను నమ్మించి మోసం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నం, బిజెవైఎం రాష్ట్ర అద్యక్షుడు మహేందర్,ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజనేయులుగౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకరరెడ్డి,జిల్లా అద్యక్షుడు బోక్క నర్సింహరెడ్డి,మాజీ కార్పోరేటర్ తోకల శ్రీశైలంరెడ్డి, షాద్‌నగర్ ఇంచార్జి అందే బాబయ్య, జిల్లా కార్యదర్శి ఇక్కరెడ్డిగూడ వెంకట్‌రెడ్డి, బిజెపి మండల అద్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, కందవాడ బిజెపి నాయకులు గౌండ్ల క్రిష్ణాగౌడ్, బిజెవైఎం అసెంబ్లీ కన్వినర్ అల్లావాడ శ్రీనివాస్‌రెడ్డి,అభిషేక్‌రెడ్డి,చేగూరి ప్రవీణ్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, భార్గవ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,గణేష్,జయసింహరెడ్డి, నల్లనవీన్, దామోదర్ తదితరులు పాల్గోన్నారు.

## రెండు ఫంక్షన్ హాల్స్ పై కేసు నమోదు

**శంకర్ పల్లి, జనవరి 29, ప్రభాతవార్త:** శంకర్ పల్లి పట్టణంలో శబ్ద కాలుష్యం వల్ల కలిగే అనర్థాలను గతంలోనే అన్నీ ఫంక్షన్ హాల్ యాజమనులని పిలిచి చట్టం గురించి అవగాహన కలిపించినప్పటికీ వినకపోవడంతో రెండు ఫంక్షన్ హాల్స్ పైన శంకర్ పల్లి పోలీసులు కేసు నమోదు. ఈ సందర్భంగా శ్రీ ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గతంలో అన్ని ఫంక్షన్ హాల్స్ యజమానులకు నోటీసులు అందజేశామన్నారు. అయినప్పటికీ ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి 10 దాటిన తర్వాత డీజే, సౌండ్ బాక్సుల ద్వారా పెద్ద పెద్ద శబ్దాలు చేసి ప్రజా జీవనానికి, ఆరోగ్యానికి ఆటంకం కలిగేలా వ్యవహరిస్తున్న రెండు ఫంక్షన్ హాల్స్ పైన కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మొయిన్ ఫంక్షన్ హాల్ తోపాటు మణి గార్డెన్ ఫంక్షన్ హాల్ యాజమానుల పైన కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.

## అంగరంగ వైభవంగా మైసమ్మ దేవతకు బోనాలు

**పెద్దేముల్, జనవరి 29, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని తింసాన్‌పల్లిలో మైసమ్మ దేవతకు అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన మైసమ్మ దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బుదవారం అమ్మవారికి మహిళలు పెద్దఎత్తున బోనాలతో ఊరెగింపుగా వెళ్ళి ఆలయ ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కుకున్నారు. నూతన ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.



# ఉపాధి హామీలో అక్రమాలు!

### పనుల్లేకుండానే బిల్లులు, రూ.కోటి స్వాహా! ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామంటున్న బిజెపి, బిఆర్ఎస్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భారీగా అక్రమాలు చోటు చేసుకు న్నట్లు తెలుస్తున్నది. రైతుల పొలాల్లో రాతి కట్టలు కట్టకుండానే పెద్ద మొత్తంలో బిల్లులు స్వాహా చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారం వెనక పొరుగు రాష్ట్రానికి చెందిన బడా బాబులు, ఓ ఉన్నతాధికారి, ఆయా మండ లాల అధికారుల హస్తం ఉన్నట్లు సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి. పరిగి నియోజకవర్గంలోని చౌడాపూర్ మండలం, పెద్దేముల్, కోటపల్లి మండలాల్లో జరిగిన ఈ అక్రమాలపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరుగా ఆరా తీసినట్లు సమాచారం. త్వరలో ఉన్నతస్థాయిలో ఫిర్యాదు చేసేందుకు ఈ రెండు పార్టీలు ప్రధాన నేతలు సిద్ధమైనారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గతేడాది పెద్దేముల్ మండలం సిద్ధన్నమడుగు తండా, కోటపల్లి మం డలం బీరోల్, చౌడాపూర్ మండలం తిరుమలాపూర్ తదితర గ్రామాల పరిధిలో రాతికట్టలు చేపట్టాలని నిర్ణయించారు. అయితే, నిరుడు భారీ వర్షాల కారణంగా వ్యవసాయ పొలాల్లో భారీగా నీరు చేరింది. అక్టోబరు చివరి వారం వరకు భారీ వర్షాలు కురిశాయి. అయితే, ఈ పనులు చేపట్టిన వ్యక్తు లు సెప్టెంబరు మాసంలో పనులు చేపట్టినట్లు రికార్డులు సృష్టించారు. పలు చోట్ల ఒకటి, రెండు రాతి కట్టలు నిర్మించి పెద్ద ఎత్తున నిర్మించినట్లు అధికా రులకు నివేదించారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిని సందర్శించి వాస్తవాలు సేకరించాల్సి ఉన్నా ఎలాంటి చర్యలు చేపట్టలేకపోయారు. జనవరి రెండో వారంలో ఈ పనులకు సంబంధించి బిల్లులు సిద్ధం చేశారు. సదరు వ్యక్తుల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ చేయాలని ఎంపీడీవోలకు ఓ అధికారి ఒత్తిడి చేసినట్లు సమాచారం. అయితే, ఎట్టకేలకు రెండు మండలాల్లో రెండు రోజు ల పాటు బిల్లులు నిలిపివేశారు. కానీ.. మరుసటి రోజే వారి ఖాతాల్లో డబ్బు జమ చేశారు. ఈ మూడు మండలాల్లో రూ.3 కోట్ల వరకు బిల్లులు జమ చేసినట్లు సమాచారం. పనులు మాత్రం అసంపూర్ణంగా ఉన్నట్లు పలు వురు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ రైతులు ఇచ్చిన సమాచారం మేరకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువరు నాయకులు రంగంలోకి దిగారు. వాస్తవాలను తెలుసుకునేందుకు మండలానికి రెండు టీములను ఏర్పాటు చేశారు. ప్రాథమికంగా వారికి లభించిన సమాచారం మేరకు పనులు జరుగలేదని తెలిసింది. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సీనియర్ నేతలు స్పష్టం చేశారు.

# ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్‌పై కొరవడిన స్పష్టత

### దివాలా తీసిన రియల్ఎస్టేట్


రిజిస్ట్రేషన్లు లేక బోసిపోయిన తహసీల్దార్ కార్యాలయం

**నవాబుపేట జనవరి 29,ప్రభాతవార్త :** ప్రభుత్వం రిజనల్ రింగ్‌రోడ్డు దక్షణభాగం అలైన్‌మెంట్ ఆపై నిర్మాణంపై సరైనా స్పష్టమైన ఇవ్వకపోవడంతో రియల్ఎస్టేట్ కుప్పకూలింది. దీంతో నిత్యం రిజిస్ట్రేషన్లతో కిటకిటలాడే మండల తహశీల్దార్ కార్యాలయం రిజిస్ట్రేషన్లులేక వెలవెలబోతోంది. నిత్యం దాదాపుగా 25 నుండి 30 రిజిస్ట్రేషన్లతో కలకళలాడే ఈ కార్యాలయం గత కొన్నినెలలుగా బోసిపోయింది. మండలంలో 2001 నుండి రియల్ ఎస్టేట్‌తో జోరుగా సాగింది. ఈ నేపథ్యంలో మధ్యవర్తిత్వం వహించేవారు. భూములు కోనుగోలు, చేసేవారితో, విక్రయించేవారితో మండల కేంద్రంలో ఎక్కడ చూసిన కలకళలాడేది. అన్ని రకాల వ్యారాలు జోరుగా సాగేవి. నేడు అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. మధ్యవర్తిత్వం వహించేవారు వ్యాపారం సజావుగా సాగుతుందనే ఊహలో విచ్చలవిడిగా అంగామా చేశారు. ఖరీదైనా కార్లు కొన్నారు. తీర్చవచ్చులే అనుకుని ఇష్టారాజ్యంగా అప్పులు చేసి దుబారా చేశారు. నేడు బిక్కమోహం వేసుకుని దుక్కులు చూస్తున్న వైనం కనిపిస్తున్నది. ఆశలన్ని ట్రిబుల్‌ఆర్‌పైనే పెట్టుకుని మంచి రోజులకోసం వెయ్యికళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఎవ్వరిని కదిలించిన నిట్టూరుస్తున్నారు. ప్రభుత్వం ట్రిబుల్‌ఆర్ ఉత్తర భాగంపై స్పందించిన విధంగా దక్షిణ భాగంపై స్పందించడం లేదని ఇక్కడి వారు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సరైనస్పష్టత ఇవ్వాలని తుది అలైన్‌మెంట్‌ను అధికారికంగా ప్రకటించాలని కోరుతున్నారు. తుది అలైన్‌మెంట్ ప్రకటిస్తే రియల్ ఎస్టేట్ పుంజుకునే అవకాశం ఉన్నదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేసుస్తున్నారు. రియల్ ఎస్టేట్‌ను నమ్ముకుని కొందరు అప్పులు చేశారలని వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. వడ్డీల భారంతో ఆవేదనకు గురవుతున్నారు. పరిస్థితి ఈలాగే కొనసాగితే మండలంలో విషమ పరిస్థితులు ఏర్పడుతాయేమోనని పరిశీలకులు భావిస్తున్నారు. ఇక పరిస్థితులు చక్కబడాలంటే రియల్ ఎస్టేట్ పుంజుకోవాల్సిందే.

# నేరాలు తగ్గించేందుకు కృషి చేయండి

### సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, డీసీపీ రాజేష్


తలకొండపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి

**తలకొండపల్లి జనవరి 29: ప్రభాతవార్త;** ప్రస్తుతం సమాజంలో యువతి, యువకులు విచ్చలవిడిగా చెడు అలవాట్లకు లోన్ కాకుండా ప్రతి ఒక్కరు బాధ్యతతో ఉండి నేరాలు తగ్గించేందుకు కృషి చేయాలని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను డిసిపి రాజేష్, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ రామ్ కుమార్ తో కలిసి తలకొండపల్లి పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసుల పనితీరు ,జరుగుతున్న నేరాలు, తీసుకుంటున్న చర్యలు తదితర విషయాలపై స్థానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసుల రికార్డులను పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని, తలకొండపల్లి గ్రామీణ ప్రాంతం అయినప్పటికీ పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. అనంతరం పోలీసులు గౌరవ వందనం చేపట్టి తమ విధిలో పట్ల అంకిత భావం చూయించారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాజేష్, అదనపు డిప్యూటీ కమిషనర్ రామ్ కుమార్, షాద్నగర్ ఎసిపి రంగస్వామి, ఆమనగల్ సీఐ ప్రమోద్ కుమార్, ఎస్సై శ్రీకాంత్, ఎస్సైలు విష్ణువర్ధన్ రెడ్డి, సీతారాం రెడ్డి, నరసింహులు నాయక్ తోపాటు ఏఎస్ఐలు పోలిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్


స్పోర్ట్సు స్కూల్‌ను సందర్శించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జనవరి 29, ప్రభాతవార్త**

చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని హకీంపేట్ స్పోర్ట్సు స్కూల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ స్పోర్ట్సులో రాకెట్ క్రీడలను ప్రవేశపెట్టి ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని స్కూల్ స్పెషల్ ఆఫీసర్‌కు సూచించారు. టెన్నీస్, బ్యాట్‌మెట్మంన్, టేబుల్‌టెన్నీస్ వంటి రాకెట్ క్రీడలను తెలంగాణ స్పోర్ట్సు స్కూల్‌లో స్పెషల్ ఆఫీసర్‌కు కలెక్టర్ సూచించారు. స్కూల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, విద్యతో పాటు క్రీడలను ఏ విధంగ నేర్పిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు, స్కూల్‌లో గల విద్యార్థుల తరగతి గదులను, క్రీడల ప్రాక్టీస్ హాల్స్‌ను, గ్రౌండ్స్‌ను, డైనింగ్ హాల్స్‌ను తిరిగి పరిశీలించిరు. విద్యార్థులకు అందించే మెనూ చార్ట్‌ను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. క్రీడల ప్రాక్టీస్ హాల్‌లో పరికరాలను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఒపెన్ గ్రౌండ్స్‌లలో వీక్షకులకు సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ స్పోర్ట్సు స్పెషల్ ఆఫీసర్ సుధాకర్‌రావు మాట్లాడుతూ స్కూల్‌లో నాలగవ తరగతి నుంచి 12వ తరగతి వరకు 430మంది విద్యార్థులు ఉన్నారని, ప్రతి సంవత్సరం 40మంది విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్‌కు తెలియజేశారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 3వరకు తరగతులు జరుగుతాయని, ఉదయం, సాయంత్రం క్రీడల ప్రాక్టీస్ ఉంటుందని తెలిపారు. మెడికల్ రూమ్‌లో మెడికల్ ఆఫీసర్, మెడిసిన్, ఫిజియోథెరఫీ అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడల అధికారి గోపాల్‌రావు, స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాశ్, మెడికల్ ఆఫీసర్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## క్రీడలతోనే ఆత్మస్థైర్యం పెంపొందుతుంది

### నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్

**నందిగామ జనవరి 28 ప్రభాతవార్త** క్రీడల ద్వారనే ఆత్మస్థైర్యం, దృఢసంకల్పం తోపాటు సంపూర్ణ ఆరోగ్యం పెంపొందుతుందని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ స్పష్టం చేశారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న విక్టరీ గ్రౌండ్లో మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ సహకారంతో ఎన్ పి ఎల్ 8 టోర్నమెంట్ లోప్రెస్ అండ్ పోలీస్, సీనియర్ విక్టరీ జట్ల మధ్య హోరా హోరిగా జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో అనూహ్య పరిణామాల మధ్య విక్టరీ క్రికెట్ జట్టు సభ్యులు బౌలింగ్ లో బ్యాటింగ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 38 పరుగుల తేడాతో విక్టరీ క్రికెట్ జట్టు గెలుపొందింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపు, ఓటములు సహజమని , ఆటలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన క్రీడాకారులందరినీ అభినందించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, ఎంపైర్లు కరుణాకర్ రెడ్డి, హరీష్ రెడ్డి, మీడియా అండ్ ప్రెస్ టీం కెప్టెన్ కావలి ప్రభాకర్, విక్టరీ టీం చంద్రశేఖర్ రెడ్డి, విక్టరీ మేనేజర్లు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బి జంగయ్య గౌడ్ ,ధార యాదయ్య, బి కృష్ణ, బి లింగం గౌడ్, రమేష్లతో పాటు సార రవీందర్ గౌడ్, ఎదిరే శ్రీహరి,బోర్ర రమేష్ కన్నా, కుంచం సంతోష్, చంద్రం, అగ్గి వెంకటేష్, అగ్గి సురేష్, సందీప్ తదితరులు ఉన్నారు.



## ఇటుక బట్టీల్లో యధేచ్ఛగా విద్యుత్‌చౌర్యం

### ఇటుక బట్టిలకు ఉచిత విద్యుత్ వాడకం
### బాలకార్మికులు పెరుగుతున్నా అధికారుల్లో నిర్లక్ష్యం
### ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
### అనుమతులు లేకుండానే ఇటుక బట్టీల నిర్వహణ

**ఇబ్రహీంపట్నం, జనవరి 29, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొందరు అక్రమార్కులు సాగు భూముల్లో యథేచ్ఛగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తు కోట్లు కొల్లగొట్టేస్తున్నారు. అన్నదాతల అమాయకత్వం, ఆర్థిక ఇబ్బందులను ఆసరగా చేసుకొని విలువైన సాగు భూములను లీజుకు తీసుకొని ఇష్టారాజ్యంగా అక్రమ ధనార్జనకు పాల్పడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఇటుక బట్టీల దందా. మాఫీయాకు మించి తలపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తోడ్పాటును అందించడానికి ఉచితంగా విద్యుత్ ను అందిస్తుంటే కొందరు ఇటుక బట్టిల నిర్వాహకులు ఉచిత విద్యుత్‌ను ఆసరాగా చేసుకొని అక్రమంగా వినియోస్తున్నారు. అదే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి తక్కువ వేతనానికి వలస కూలీలను తీసుకొచ్చి వెట్టి చాకిరి చేయిస్తున్నా…కార్మిక శాఖ మాత్రం తమకు ఏమి పట్టనట్లు వ్యవరిస్తున్నది. ఇటుక బట్టిల నిర్వాహకుల వద్ద మామూళ్లు తీసుకొని అటువైపు చూడడం లేదంటూ సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు అందితే లేదా ఉన్నతాధికారుల ఆదేశిస్తే బట్టిలపై నామమాత్రపు దాడులతో సరిపెట్టుకుంటున్నారు.

**ఇటుక బట్టీలకు ఉచిత విద్యుత్....**

జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో నిర్వహిస్తున్న ఇటుక బట్టీలకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్ ను చౌర్యం చేస్తూ అక్రమానికి పాల్పడుతున్నారు. అంతా విద్యుత్ అధికారులకు తెలిసినా..బట్టి తయారీ కేంద్రాల యజమానులతో కుమ్మక్కై చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్‌ను ఇటుక బట్టి తయారీ కేంద్రాల నిర్వహకులు వాడకంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతుంది. దీనిపై విద్యుత్ అధికారులు చొరవ తీసుకొని నివారించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో కొంతైనా మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.

పెట్టుబడికి మూడురెట్లు లాభాలు గడిస్తున్నా వ్యాపారులు ఎలాంటి పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో గృహ నిర్మాణం పనులు ఊపందుకోవడంతో ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు..ఆరుకాయలుగా సాగుతోంది. ఇటుకలకు నిర్ణీత ధర అంటూ ఏమీ లేక పోవడంతో ఒక్కో ఇటుకను రూ.10 నుంచి రూ.12 వరకు విక్రయిస్తున్నారు.

**ఓ బడా నేత అండతో నిబంధనలకు విరుద్ధంగా..**

ఇటుక బట్టీలను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ, మైనింగ్, కాలుష్య నియంత్రణ, విద్యుత్ శాఖ, కార్మిక శాఖ అధికారుల అనుమతులు తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసే బట్టీలకు పంచాయతీ తీర్మానం కూడా తప్పని సరిగా ఉండాలి. అయితే ఇవేమీ పట్టించుకోకుండానే ఓ బడా నేత అధ్యక్షతన నిబంధనలకు పాతర వేసి ఇటుక బట్టీలు ఏర్పాటు చేశారు. వలస కూలీలతో నిబంధనలకు విరుద్ధంగా వెట్టిచాకిరీ చేయిస్తున్నా.. కార్మిక శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. కొన్ని చోట్లతెలియని కార్మికులుగా మారి ఇటుక బట్టీలలో కూలీ పని చేస్తున్నారు. జిల్లాలో దాదాపుగా వందకు పైగ ఇటుక బట్టీలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇటుక బట్టిల్లో పనులు చేస్తున్న కూలీల పిల్లలను చదివించడానికి బట్టిలోనే పాఠశాల అదేవిధంగా ఉపాధ్యాయులను నియమించి, లేక సమీపంలోని పాఠశాలకు పంపి విద్యను అందించాలి. కానీ బట్టిల నిర్వాహకులకు ఏమి పట్టవు. అధికారులు కూడా మామూళ్ల మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

**కేసులు బుక్ చేస్తాం..**

**విద్యుత్ ఎడిఈ ఇబ్రహీంపట్నం సీతారాం**

ఇబ్రహీంపట్నం సబ్ డివిజన్ పరిధిలో నిబంధలనకు విరుద్ధంగా విద్యుత్‌ను వాణిజ్య పరిశ్రమలకు, ఇటుక బట్టీలకు వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్ వాడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు బుక్ చేస్తాం.


మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషిచేస్తాం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త :** వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న వ్యవసాయ మార్కెట్‌కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పాల్గొని మార్కెట్ వ్యవసాయ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… అన్ని సమస్యలు పరిష్కరించడం కోసం కృషిచేస్తామన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పిటీసీ బొక్క జంగారెడ్డిలు మంత్రికి శాలువా కప్పి సత్కరించారు.

## మల్లారెడ్డి కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**మేడ్చల్, జనవరి 29, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడలో గల మల్లారెడ్డి ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పరీక్షలో ఫేయిల్ అవుతా ననే భయంతో కళాశాల భవనం నాలుగో అంతస్తు నుండి దూకబోయిన బీటెక్ ఫస్ట్ఇయర్ స్టూడెంట్ కీర్తిని వాచ్‌మెన్‌తో పాటు తోటి విద్యార్థులు కాపాడి ఆత్మహత్యయత్నాన్ని నియంత్రించారు.

## ఘనంగా ఏఐ హాక్ డేస్ సదస్సు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 29, ప్రభాత వార్త:** వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో స్వేచ్ఛ భాగస్వామ్యంతో బుధవారం ఏఐ హాక్ డేస్ 2025 నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల డీన్ ఎస్‌వోఈ వి. విజయకుమార్ ప్రారంభించారు. ఫిబ్రవరి 15,16 తేదిల్లో జరిగే ఏఐ హాక్ డేస్ 2025కు సన్నాహక కార్యక్రమంగా నిర్వహించినట్లు తెలిపారు. తదుపరి దశలో ఉత్తమ జట్లను ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 52 బృందాల నుండి 156 మంది పాల్గొన్నట్లు తెలిపారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, క్రియేటివ్ టెక్ డొమైన్లలో కృత్రిమమేధ ఆధారిత ప్రాజెక్టులను సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీపీజేఏకే ఇన్ఫోటెక్ శ్రీ శ్యామ్‌సాగర్, బిజినెస్ కన్సల్టెంట్ లిల్లీ పుష్ప, డాక్టర్ విష్ణుమూర్తి, హెచ్‌వోడీ ఏఐ ఎ.మల్లిఖార్జున్ రెడ్డి, ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ప్రాణప్రదాయిని : ఎస్ఐ అరుణన్‌కుమార్



మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

**నవాబుపేట జనవరి 29,ప్రభాతవార్త :** వాహనచోదకులకు హెల్మెట్ ప్రాణప్రదాయినిగా పనిచేస్తుందని ఎస్ఐ అరుణకుమార్ అన్నారు. బుధవారం రోడ్డు భద్రత వారోత్స వాల్లో భాగంగా మండల కేంద్రంలో మెల్మెట్ ధరించిన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పోలీస్‌స్టేషన్ పరిసరాల నుండి చిట్టిగుద్ద లింకు రోడ్డు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు విధిగా హెల్మెట్ ధరించాలని స్వీయరక్షణ పొందాలని పిలుపు నిచ్చారు. పోలీసులు పదే పదే రోడ్డు భద్రత విషయాలను ప్రభోదించడానికీ ప్రధాన కారణం రక్షణ చర్యలు తీసుకోక పోవడంతో విలువైనా ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న వైనం ఆందోళన కరంగా మారిందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించడం భాధ్యతగా పోలీసులు వ్యవహరించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కారు నడిపేవారు విధిగా సీటు బెల్ట్ ధరించాలని లేని పక్షంలో బెలూన్‌లు తెరుచుకోక ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. ఈ నేపథ్యంలో సీటు బెల్ట్ ప్రాధాన్యత ఉందని అన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపటం ప్రమాదకరమని చెప్పారు. మద్యం సేవించిన వ్యక్తి సరైనా విచ్చక్షణలో ఉండరని దీంతో వాహనాలు సరైనా పద్ధతిలో పడపలేక ప్రమాదాలకు గురైె వారతో పాటు సవ్యంగా వాహనం నడిపేవారుకీ కూడా ప్రమాదం జకుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు, జందార్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎదురుదురుగా రెండు బైక్‌లు ఢీ
### ఒకరికి గాయాలు

**కేశంపేట జనవరి 29 ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డ సమీపంలో ఉదయం 10 గంటలకు సమయంలో రెండు బైకులు ఢీకొన్న ఘటనలోఒకరికి గాయాలైన ఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి లేమామిడి గ్రామానికి చెందిన బైండ్ల శ్రీకాంత్ అని ప్రమాదం లో శ్రీకాంత్‌కు కుడికాలు, కి చేతి కి గాయాలు అయ్యాయి స్థానికులు తెలిపారు.



స్థానికులు వెంటనే 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందిం చారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం షాద్‌నగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు శ్రీకాంత్ కుటుంబ సభ్యులు తెలిపారు.

## పోలేపల్లిలో సీఎం చిత్రంకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న రైతులు, ప్రజలు, అధికార పార్టీ నేతలు

**ఆమనగల్లు, జనవరి29, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులు, గ్రామస్థులు పాలాభిషేకం చేశారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా పథకం అమలు కు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన పైలెట్ ప్రాజె క్టు విలేజ్ క్రింద పోలెపల్లి గ్రామం ఎంపికైంది. ఈమేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్ అధ్యక్షతన గ్రామస్థులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండల యువజన కాంగ్రెస్ అధ్య క్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు ఫరీద్, గ్రామసు ్థలు బాల్ రాం, కర్నాటి భగవాన్‌రెడ్డి, కర్నాటి కృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డి, జంగయ్య, జాగ్‌రా ము, శేఖర్, గైని శ్రీశైలం, విజయ్ రాథోడ్, కిషన్, దారెడ్డి అభినవ్‌రెడ్డి, డి. మహేశ్, కొండలు, జగన్, దేవుల రవి, ప్రేమలత, యాదమ్మ, కృష్ణారెడ్డి, చిన్న జంగయ్య, జంగయ్య, ఈశ్వర్, శేఖర్‌గౌడ్ , అభిషేక్, ఈదమయ్య తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**ఆమనగల్లు, జనవరి29, ప్రభాతవార్త:** ప్రజాయుద్ధ నౌక గద్దరన్నపై కేంద్రమం త్రి, బీజేపీ నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరిం చుకుని, మంత్రి పదవి నుండి వైదొలగాలని గద్దరన్న విగ్రహ నిర్మాణ కమిటీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ పాత్ర ఎనలేనిదని, ఆయన పాడిన గీతాలతో తెలంగాణ ఉద్యమం తారాస్థాయికి చేరిందన్న విషయాన్ని మంత్రి గుర్తించాలని సూచించారు. గద్దరన్న విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో బుధవారం ఆమనగల్లులో బండి సంజయ్ వ్యాఖ్యలపై నిరసన తెలిపారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని డా.బీఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసంధర్భంగా లక్ష్మణశర్మ మాట్లాడుతూ గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బండి సంజయ్ బాధ్యతరహితమని ఆరోపించారు. బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలను వెంటను ఉపసంహరించుకుని తెలంగాణ ప్రజానీకానికి బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బార్ అసోషియేషన్ అధ్యక్షులు జగన్, ఇజ్రాయిల్, ఎగిరిశెట్టి సత్యం, అవ్వారి శివలింగం, సుధాకర్, రజితక్క, స్వాతి నర్సింహ్మా, కేశమల్ల బిక్షపతి, జక్క గోపాల్, శేఖర్, గార్లపాటి శ్రీను, శేఖర్, యాదయ్య, శంకర్, పుల్లయ్య, యాదయ్య, గాజుల సురేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

## విగ్రహాప్రతిష్టకు కాటమయ్య దేవాలయం ముస్తాబు
### ఈ నెల 30,31 వరకు ఉత్సవాలు
### -భారీ ఏర్పాట్లు చేసిన గౌడ సంక్షేమ సంఘం



ముస్తాబైన కంఠమేశ్వర దేవాలయం

**ఆమనగల్లు, జనవరి29, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణ సమీపంలోని కాటమయ్యగుట్టపై వెలసిన శ్రీకంఠమేశ్వర దేవాలయంలో జనవరి 30, 31న విగ్రహాప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం వద్ద నూతనంగా ప్రతిష్ఠించనున్న శ్రీపబ్బతి ఆంజనేయస్వామి, శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీమైసమ్మతల్లి, నవగ్రహాలు, కౌండిన్య మహర్షి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి కంఠమేశ్వర ఆలయం సర్వం సిద్ధమైంది. దేవతామూర్తుల విగ్రహాలతోపాటు ఆలయ ఆవరణలో సర్వాయి పాపన్నగౌడ్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. జనవరి30, 31 రెండురోజుల పాటు జరిగే విగ్రహాప్రతిష్ట కార్యక్రమంలో చివరిరోజు శుక్రవారం ప్రతిష్ట కార్యక్రమాన్ని జరగనున్నదని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా కాటమయ్యగుట్ట కింది భాగం నుండి పైభాగంలోని ఆలయం వరకు పరిసరాలను చదును చేసి విశాలంగా మార్చేశారు. మంచినీటి వసతి, చలువ పందిరులు ఏర్పాట్లు చేశారు. దినదినాభివృద్ధి చెందుతున్న శ్రీకంఠమేశ్వర దేవాలయం సందర్శనకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశాలు ఉన్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చుక్కా అల్లాజీగౌడ్, వైస్ చైర్మన్ పల్లె నారాయణగౌడ్, దూసకంటి యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి, రవిందర్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, గజ్జ బాలకృష్ణగౌడ్‌లు తెలిపారు.

## వీధి కుక్కల దాడిలో మచ్చల జింక మృతి

**కడ్తాల్, జనవరి 29, ప్రభాత వార్త :** వీది కుక్కల దాడిలో మచ్చల జింక మృతి చెందిన ఘటన కడ్తాల్ మండలం పరిధిలో ఉన్న పిరమిడ్ ధ్యాన కేంద్రం సమీపంలో ఉన్న అడవిలో బుధవారం చోటు చేసుకున్నది. ఫారెస్ట్ అధికారుల కథనం మేరకు.. అడవిలో కొంత కాలంగా జింకలు, అడవి పందులు, నెమళ్ల సంఖ్య బాగా పెరిగింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం మచ్చల జింక అటవీ ప్రాం తంలో తిరుగుతుండగా పిరమిడ్ అడవి ఆవరణలో ఉన్న ఊర కుక్కలు గమనించి మూకుమ్మడిగా దాడి చేయడంతో జింక మృతి చెందింది. అనంతరం మృతి చెందింది జింకను కడ్తాల్ మండల పశువైద్యాధికారి భాను నాయక్ అధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ వీధి కుక్కలు జింకను మెడ, కదుపు, వివిధ భాగాలపై దాడి చేయడంతో ఊపిరాడక మృతిచెనట్లు డాక్టర్ భాను నాయక్ తెలిపారు.

## పథకాలు బిజెపివి .. సోకులు కాంగ్రెస్‌వి
### బిజెపి సీనియర్ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి

**కేశంపేట జనవరి 29 ప్రభాత వార్త** సొమ్ము ఒకరిది సోకొకరిదిలా వ్యవహరిస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు బిజెపి సీనియర్ నాయకుడు కర్రెడ్ల నరేందర్ రెడ్డి. బుధవారం మీడియాతో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు కేంద్ర ప్రభుత్వం పేర్లే పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రేషన్ కార్డుల పైన కూడా కేంద్ర ప్రభుత్వం పేరు వచ్చేలా చూడాలని ఆవాస్ యోజన పథకం ఎక్కడ పోయిందని కేంద్ర ప్రభుత్వ పథకాలపై కేంద్ర ప్రభుత్వం పేరు వచ్చేలా చూడాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు మేమే తీసుకెళ్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదని, రైతులను మోసం చేయకుండా ఎలక్షన్ ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వేల్జాల్‌లో ఘనంగా ఊర్సు ఉత్సవాలు



**తలకొండపల్లి జనవరి 29: ప్రభాతవార్త;** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వేల్జాల్ గ్రామంలో ఈ రోజు 35వ ఉర్సు ఉత్సవాలు ముస్లిం మత పెద్దలు దర్గా ముతవల్లి,అబ్దుల్ నయుమ్ అధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అబ్దుల్ కలీమ్,అబ్దుల్ రహీమ్‌లతో పాటు ఊర్సు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ముజిబూర్ రెహమాన్ హాజరై ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం ముస్లిం మత పెద్దలు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌ను ముజిబూర్ రెహమాన్‌ను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వహీద్ అల్లీ,ఫవదుర్ రహమాన్, ఫరుఖీ,ఖాజాబురునోద్దిన్ తదితరులు ఉన్నారు.

## కుటుంబం మద్దతుతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చు
### మాజీ మున్సిపల్ చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 29,ప్రభాత వార్త:** కుటుంబ సభ్యుల మద్దతు సహకారం ఉంటే ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ చైర్మన్‌గా అయిదేండ్లు పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఆయన తనను కనిపెంచిన తల్లితండ్రులు, అన్న వదినలతో పాటు తమ్ముడు మరదలను కలిసి తాను రాజకీయాల్లో రాణించడానికి కుటుంబ సభ్యులు కలిసి దీవేనలు తీసుకున్నారు. మొదటగా తల్లితండ్రులు మల్లారెడ్డి లక్ష్మమ్మ దంపతులను మాజీ చైర్మన్ దంపతులు కలిసి కాళ్లు మ్రొక్కి దీవేనలు తీసుకున్నారు. అనంతరం అన్నవదినలు సత్తిరెడ్డితిర్మలతను కలిసి జ్ఞాపికను అందజేసి శాలువా కప్పి కాళ్లమ్రొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు. తదనంతరం తమ్ముడు రాజేశ్వర్‌రెడ్డి మరదలు స్వప్నను శాలువాకప్పి మెమెంటోను అందజేశారు.



తల్లితండ్రుల దీవేనలు తీసుకుంటున్న కొండల్ రెడ్డి

## నేడు కరెంట్ బంద్

**మేడ్చల్, జనవరి 29, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని సాయిగీతాశ్రమ విద్యుత్ ఫీడర్ పరిధిలో నేడు కరంట్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ గుండ్లపోచంపల్లి ఏఈ విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. 44వ జాతీయ రహదారిలో విద్యుత్ నిర్వహణ పనులు చేపడుతున్న సందర్భంగా నేడు కండ్లకోయ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి సాయిగీతాశ్రమ ఫీడర్ ప్రాంతంలోని ప్రెస్టెజ్ పార్క్, కార్తిక్‌రెడ్డి గోదాం, ఆంథమ్ విల్లాస్, సోమినయ్ స్టీల్, కేవీ రెడ్డి కాలనీ, మైపీ విల్లాస్, జయదర్శిని ఏరియాల్లో నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరంట్ ఉండదని తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## మాల బంటిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి
### -మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భీమ్

**చేవెళ్ళ, జనవరి 29, ప్రభాతవార్త** నల్గొండ జిల్లా సూర్యపేట పట్టణంలో మాల సామాజిక వర్గానికి చెందిన మాల బందిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మాల మహనాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భీమ్ డిమాండ్ చేశారు.బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాల మహనాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భీమ్ మాట్లాడుతూ కుల ఆహంకారంతో హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.గత కొంత కాలంగా మాలలపై దాడులు జరుగుతున్నాయని, మాల సామాజిక వర్గానికి చెందిన కవులు, మేదావులు, ఉద్యమకారులపై పాటల, చరనల, మాటలతో దాడులు జరుగుతున్నాయన్నారు. సమాజం ముందు మాల సమాజాన్ని దోషులుగా చిత్రీకరించడను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఇప్పటికైన మాల సమాజం మెల్కోని అస్థిత్వ పోరాటానికి సిద్ధం కావాలన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటిరియల్‌ను పంపిణీ చేస్తున్న బహదూర్‌పుర ఎమ్మెల్యే

## పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి
### బహదూర్‌పుర ఎమ్మెల్యే ముబీన్

**కొడంగల్,జనవరి 29ప్రభాతవార్త** విద్యార్దులు పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని బహదూర్‌పుర ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యే ముబీన్ అన్నారు.బుధవారం కొడంగల్ పట్టణంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ అద్యక్షులు ఎస్బీ.గుల్షన్ అద్వర్యంలో కార్పోరేటర్ ఖాదర్‌తో కలిసి10వ తరగతి ఉర్దూ మీడియం 30 మంది విద్యార్ధులకు అన్ ఇన్ వన్ మెటిరియల్‌ను అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్దులకు అన్ ఇన్ వన్ మెటిరియల్‌ను అందిస్తున్నా కొడంగల్‌లో మాత్రం పాఠశాలలో విద్యార్దులకు పంపిణీ చేసేందుకు అనుమతి ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు.జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాద్యాయుడు రాంరెడ్డిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.అదే విధంగా పార్టీ అద్యక్షులు అసదుద్దిన్ ఓవైసీ దృష్టికి తీసుకువెళ్ళి అసెంబ్లీలో ప్రస్తావిస్తామన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులుషేక్ రూమన్,ఎండీ.సర్తజ్ హుస్సేన్,ఎండీ.సైఫన్,ఎండీ.అజహార్, సయ్యద్ ముఉస్తాఫా,ఎండీ ముర్తుజా,షేక్ అహ్మద్,ఎండీ.ఖాలీద్,ఎండీ. దానిష్, ఎండీ ,రెహన్, ఎండీ,సమీర్,షేక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షల డప్పులు వేల గొంతుకులకు రావాలి
### మాజీ మంత్రి ఏసీఆర్‌ను ఆహ్వానించిన మందకృష్ణ మాదిగ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 29, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో నిర్వహించబోయే లక్ష డప్పులు..వేల గొంతులు కార్యక్రమానికి రావాల్సిందిగా మందకృష్ణ మాదిగ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్‌ను ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారం వచ్చిన సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతి ప్రయోజనాల కోసం అందరం కలిసికట్టుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉంటామని. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలుబడిన వెంటనే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో వర్గీకరణ చేపడాతాం అని ప్రకటించారని తెలిపారు. దానికి అనుగుణంగానే ప్రభుత్వంతో వర్గీకరణ చేపించే బాధ్యత తనదే అని మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మంద కృష్ణ మాదిగ కు హామీ ఇచ్చారు. లక్షల డప్పులు..లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేయబోతున్నదని, ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి లక్షలాది మంది స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



మందకృష్ణ మాదిగ ను సన్మానిస్తున్న మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ దంపతులు

## సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారందరికీ అందుతాయి
### బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి



**యాచారం,జనవరి 29, ప్రభాతవార్త** ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందని ఎలాంటి దిగులు చెందవద్దని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు విస్మరించిన సంక్షేమ పథకాలను పునః ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రథమంగా ఇందిరమ్మ ఇల్లు అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రొసీడింగ్లు అందుతాయని ఎవ్వరూ నిరాశ నిస్పృహలకు వెళ్ళొద్దని కోరారు. గత 11 సంవత్సరాలుగా ఇల్లు లేక పూరి గుడిసెలలో ఉన్న వారందరూ త్వరలో పక్కా ఇల్లు నిర్మాణం జరగనుందని అరులైనవారు పథకం లభిస్తుందన్నారు. యాదయ్య, రవీందర్, శేఖర్, అలెగ్జాండర్, నరసింహ, నరేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి



బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

**యాచారం,జనవరి 29, ప్రభాతవార్త** ఉద్యమనేత గద్దర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని మాల మహానాడు మండల అధ్యక్ష కార్యదర్శులు మండలి గోపాల్,కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం యాచారం మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై గల అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో బండి సంజయ్ అనుచిత వాక్యాలను నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేసి ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. డాక్టర్ చిక్కుడు గుండాలు మాట్లాడు తూ.. నిరుపేదల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి గద్దర్ అని ఆయనను కించపరుస్తూ మాట్లాడిన మాటలకు తెలంగాణ రాష్ట్రం ప్రజలం దరూ చింతిస్తున్నారని అన్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన బిజెపి నాయకులు కొందరు బండి సంజయ్‌కి వతస్తు పలకడం దురదృష్టకరమన్నారు. ఇబ్రహీంప ట్నం నియోజకవర్గ నాయకులు బండి మహేష్, భర్తకి జగన్, మనోజ్, ప్రవీణ్, హనుమండ్ల కృష్ణ, ధనరాజ్ రవి మల్లేష్ కుమార్ గోరేటి గణేష్ కృష్ణమూర్తి వందలాదిమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంభమేళా యాత్రికులకు వైఎస్ఆర్ సాయం

**ఘట్‌కేసర్, జనవరి 29, ప్రభాతవార్త:** కుంభమేళాకు వెళ్తున్న హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర యాత్రికుల బస్సు ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద ఆగిపోయింది. దేశంలోని జ్యోతిర్లింగాల దర్శనం చేసుకుంటున్న హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన యాత్రికులు శ్రీశైలంలో మల్లిఖార్జునస్వామి దర్శనం చేసుకొని తిరిగి ప్రయోగ్‌రాజ్‌లో కుంభమేళా పుణ్యసా న్నానాలకు వెళ్తున్నారు. ఓఆర్ఆర్‌పై ఘట్‌కేసర్ టోల్‌ప్లాజ్ వద్దకు రాగానే వారు ప్రయాణిస్తున్న బస్సు మం గళవారం రాత్రి చెడిపోయి ఇక్కడే ఉండిపోయారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి వెంటనే యాత్రికులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసి బుధవారం మధ్యాహ్నం వరకు తగిన వసతి కల్పించారు. తమ ప్రయాణానికి ఆటంకం కల్గి ఆకలి, నిద్ర లేక ఇబ్బందులు పడుతున్న తమకు వైఎస్ రెడ్డి ట్రస్ట్ నుంచి పండ్లు, బిస్కెట్లు అందజేసి కార్పెట్ వంటి వసతి కల్పించడం పట్ల హిమాచల్ యాత్రికులు సుదర్శన్‌రెడ్డి బృందానికి కృతజ్ఞతలు తెలియజేసి సెల్ఫీలు దిగారు.ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు బసవ రాజుగౌడ్, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, జగదీష్‌గౌడ్, మమతశర్మ, స్నేహ, బాలకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## జాయింట్ కలెక్టర్‌ను కలిసిన రైతులు



డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

**ఆమనగల్లు, జనవరి29,ప్రభాతవార్త:** గ్రీన్‌ఫీల్డు రోడ్డు భూసేకరణ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రాజు బుధవారం ఆమనగల్లు తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. భూసేకరణ తీరును ఆయన పరిశీలించారు. అధికారి రాకను పురష్కరించుకుని రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న సాకిబండతండా, చెన్నంపల్లి గ్రామాల రైతులు మర్యాదపూర్వకంగా కలుసుకుని భూములు కోల్పోతే తాము ఎదుర్కొబోయే నష్టాన్ని వివరించి ఆవేదన చెందారు. ఈమేరకు రైతులు పలు డిమాండ్‌లను అధికారికి వివరించి వినతిపత్రం అందజేశారు. రైతుల డిమాండ్‌లను కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని అధికారి రాజు తెలిపారు. కాగా గ్రీన్‌ఫీల్డు రోడ్డు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ సాకిబండతండా రైతులు గత కొన్ని రోజులుగా సర్వేను అడ్డుకుంటున్న అడ్డుకుంటున్న విషయం తెలిసిందే. కాగా వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు రవిరాథోడ్, జైపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాజురెడ్డి, యాదిరెడ్డి, పాండు, రాజేందర్, రమేష్, బోడియా తదితరులు ఉన్నారు.

## రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
### మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా



విలేకరులతో మాట్లాడుతున్న బి ఆర్ఎస్ నాయకులు

**తలకొండపల్లి జనవరి 29: ప్రభాతవార్త;** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రజలందరినీ నమ్మించి మోసం చేసిందని తల కొండపల్లి మాజీ జెడ్పిటిసి, బి ఆర్ఎస్ నాయకులు పద్మ నరసింహ, బి ఆర్ఎస్ మండల నాయకులు పెరుమల జోతయ్య విమర్శించారు. బుధవారం నాడు తలకొండపల్లి మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందేందుకు కాంగ్రెస్ పార్టీ అనేక ఉచిత హామీలు గుప్పించిందని, తుదకు ఎన్నికల అనంతరం ఒక్క హామీను కూడా నెరవేర్చడం లేదని వారు విమర్శించారు. రైతులందరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా పథకం, అందరికీ రేషన్ కార్డ్స్, వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్ పెంచే కార్యక్రమం చేపడతామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి ప్రజలు నట్టేట ముంచారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. జనవరి 26న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో ప్రజలకు ఈనెల 26న అర్ధరాత్రి నుంచి రైతు బీమా డబ్బులు టకాటక పడతాయని, తెలిపి మండలంలో ఒక గ్రామానికి మాత్రమే ఎంతవరకు సమంజసమని వారి ప్రశ్నించారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని అనేక గ్రామాలమంది ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే కేవలం మండలంలో ఒక గ్రామాన్ని మాత్రమే గుర్తించి సంక్షేమ పథకాలు అందజేయడం విడ్డూరమని వారు విమర్శించారు. తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, టిఆర్ఎస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ పే రుమల లలిత జోతయ్య, రాంపూర్ దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీశైలం, టిఆర్ఎస్ నాయకులు విటల్, పాండు, జంగయ్య ప్రశాంత్ శ్రీరాములు నరసింహ రవి రవి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య తండాకు డాంబర్ రోడ్డు తెచ్చిద్ది కాంగ్రెస్



**కేశంపేట జనవరి 29 ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది మా గిరిజన తండాకు డాంబర్ రోడ్డు తెచ్చింది అని గిరిజనలు ఆనందం వ్యక్తం చేశారు. కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామ పంచాయతీ పరిధిలో గల బాల్య తండా వాసులకు గత 15 సంవత్సరాల నుండి తండా నుండి తొమ్మిది రేకుల గ్రామానికి రాకపోకలకు దారి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళమని . 2023 లో ఎలక్షన్ ప్రచార నిమిత్తం బాల్య తండాకు విచ్చేసిన వీర్లపల్లి శంకర్ దృష్టికి తాండాకు వెళ్లేందుకు గిరిజనులు పడుతున్న ఇబ్బందులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి తీసుకెళ్లగా ఎమ్మెల్యేగా గెలిచిన వెంబడే తొమ్మిది రేకుల నుండి బాల్య తండా వరకు 2.5 కిలోమీటర్స్ కు రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించి బీటీ రోడ్డు నిర్మించడం జరిగినది .రోడ్డు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన బీస కరుణాకర్ రెడ్డి కి మరియు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే శంకర్ కు తండావాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్య తండావాసులు ఉడ్తవత్ అంజ నాయక్ ,లక్ష్మణ్ నాయక్ ,సేవియా నాయక్, జాన్యనాయక్ ,రవి నాయక్, లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల్‌కు పూర్వవైభవం తీసుకురావాలి
### -కొనసాగుతున్న ఉత్తరాల ఉద్యమం



పోస్టాఫీస్‌లో ఉత్తరాలు పంపిస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, నాగేశ్, ప్రేమ్‌కుమార్

**ఘట్‌కేసర్, జనవరి 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాసంస్థకు పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతిఒక్కరూ సహకరించాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ పిలుపునిచ్చారు. గురుకుల్‌ను కాపాడుకుందాం అంటూ చేపట్టిన ఉత్తరాల ఉద్యమం బుధవారం రెండోరోజు స్థానిక తపాలా కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాటుతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతిపత్రాలు రాసి పోస్ట్ చేశారు. పోస్టాఫీస్‌లో మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో బచ్చు నాగేశ్ స్పీడ్‌పోస్ట్ ద్వారా ఉత్తరాలను పంపించారు. 27 ఎకరాలు కల్గిన గురుకుల్ భూమిని ప్రభుత్వం కాపాడి దేవాదాయశాఖ నుంచి విద్యాశాఖకు బదిలీ చేయాలని కోరారు. ఘట్‌కేసర్‌లోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను గురుకుల్‌లోకి తరలించి గురుకుల్ పాఠశాలలో విలీనం చేయాలని, బన్సీలాల్ వ్యాస్‌జీ ప్రభుత్వ పాఠశాల, కళాశాలగా నామకరణం చేయాలని కోరుతూ 107 మంది శాసనసభ్యులకు, 40 మంది శాసనమండలి సభ్యులకు, 12 మంది మంత్రులకు పూర్వవి ద్యార్థులు ఉత్తరాలు రాసి పోస్ట్ ద్వారా పంపించారు. ఈకార్యక్రమంలో కంది ప్రేమ్‌కుమార్, అందెల అభిలాష్‌యాదవ్, కొమ్మిడి రాఘవేంద్రరెడ్డి, శివరాత్రి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



సామావేశంలో అధికారులకు పలు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

## పథకాల అమలులో అధికారులదే బాధ్యత

### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, జనవరి 29, ప్రభాతవార్త :** ప్రతి ఒక్క అర్హునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని..వాటి అమలులో అధికారులదే కీలకపాత్ర అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పథకాలపై బుధవారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్‌లో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులతో శాఖల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. పథకాల అమలులో రంగారెడ్డి జిల్లాలోనే ఇబ్రహీంపట్నం నియోజకవరర్గాన్ని తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు పారదృకంగా నిలవాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో, మున్సిపాలిటీలో అధికారులు మళ్లి గడపగడపకు సర్వే చేయాలని..ప్రతి ఒక్క అర్హునికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు బాధ్యత వహించాలని వివరించారు. గడ్డిన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి, ఆర్డిఓ అనంతరెడ్డి, ఇబ్రహీంపట్నం మండల ప్రత్యేక అధికారి నవీన్ రెడ్డి, ఉప్పరిగూడ పిఎసిఎస్ ఛైర్మన్ పాండురంగారెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలలాల అధికారులు, పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

**సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ..**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రజాభవన్‌లో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అందజేశారు. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలాలకు చెందిన లబ్ధిదారులకు రూ.42.56లక్షలు విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.

## బండి కాదది తొండి...

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### యుద్ధనౌక గద్దర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు తగవు



బండిసంజయ్ వ్యాఖ్యలపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 29 :** ప్రజా యుద్దనౌక గద్దర్ పదవుల కోసమో... డబ్బుల కోసమో.. అవార్డుల కోసమో తన జీవితాన్ని పనంగా పెట్టి పని చేయలేదని, తెలంగాణ కోసం పీడిత, పేద ప్రజల కోసం, అణగారిన వర్గాలు, మహిళల కోసం గద్దర్ పోరాటం చేశారని, అలాంటి మహావ్యక్తిని అర్థపర్థం లేకుండా పని కట్టుకొని విమర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తొండి సంజయ్ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గద్దర్ పట్ల కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు, విమర్శలు సరి కావని హితవు పలికారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న గొప్ప కళాకారుడు, ఉద్యమకారుడు గద్దర్ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో ఉద్యమాలను మలిచి తన ఆటా పాట ద్వారా ప్రభుత్వాలను కదిలించిన గొప్ప విప్లవ స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్అలీఖాన్ బాబర్, పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బాల్‌రా జ్‌గౌడ్, జంగ నర్సింహ్మా యాదవ్, రాజు, గూడ వీరేశం, హరినాథ్ రెడ్డి, ఆగీర్ రవికుమార్ గుప్త, గ్రామ పెద్దలు హన్మారి వెంకటయ్య, శ్యాంసుందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ సాదిక్, పూర్వ విద్యార్థి ఖాదర్‌గోరి, సీనియర్ నాయకులు రఘునాయక్, యువ నాయకుడు జాంగారి రవి, నలమోని శ్రీధర్, సీతారాం, ప్రకాశ్, సుక్యానాయక్, అంబటి రాజు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో గుర్తుతెలియని శవం లభ్యం

### ఆచూకీ తెలిసిన వారు పోలీసులను సంప్రదించండి

**షాద్‌నగర్ రూరల్, జనవరి 29, (ప్రభాత వార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న గుంతల్లో బుధవారం గుర్తుతెలియని లభ్యం అయినట్లు షాద్‌నగర్ పోలీసులు మీడియాకు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన వ్యక్తి సుమారు 40-45 సంవత్సరాలు ఉంటుందని, నీలం రంగు టీషర్టు, నైట్‌పాయింట్ ధరించి ఉన్నాడని వారు పేర్కొన్నారు. సుమారు మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు గుంతలో పడినట్లు కనిపిస్తుందని, మృతుని వివరాలు తెలిసిన వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని వారు మీడియా ద్వారా తెలియజేశారు.

## రైతుల భూములు రియల్టర్‌కు రిజిస్ట్రరు చేసిన డిప్యూటి తహశీల్దారు

### బాధిత రైతులు నిలదీయడంతో మళ్లీ వారికి రిజిస్ట్రేషన్

### రైతులపై రియాల్టర్ పోలీసులకు ఫిర్యాదు

**పూడూరు, జనవరి 29, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధానికి 60కిలోమీటర్ల దూరంలో ఉన్న భూముల దరలకు రెక్కలు రావడంలో భూములను ఎలాగైనా ఆక్రమించుకోవాలన్న ఉద్దేశంతో కొందరు రియల్టర్లు అధికారులతో కుమ్మక్కై రైతులకు తెలియకుండానే లోలోపలే రిజిస్ట్రేషన్లు చేసుకున్న సంఘటన పూడూరు మండలం చెన్‌గోముల్ గ్రామంలో చోటు చేసుకుంది.బుధవారం పలువురు రైతులు విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పూడూరు మండలం చెన్‌గోముల్ గ్రామనికి చెందిన 496 సర్వేనెంబరులో 10.22 ఎకరాల భూమి ఉంది. ఇట్టి భూమిని 2015-16 సంవత్సరంనుండి చెన్‌గోముల్ గ్రామానికి చెందిన గఫార్‌ఖాన్ 2-02ఎకరాలు,హమ్రాన్‌ఖాన్ 0.20గుంటలు ఎండి ఇస్మాయిల్ 1.00ఎకరం,అంగడి చిట్టంపల్లి గ్రామానికి చెందిన మల్గ అంజయ్య 3-00ఎకరాలు,మల్గ బుచ్చమ్మ 1-00 ఎకరం,మల్గ బుచ్చమ్మ 2-00 ఎకరాలు,మల్గ మల్లేశం 1-00 ఎకరాల చొప్పున రికార్డులతో పాటు కబ్జాలో ఉంటూ భూమిలో పంటను సాగుచేస్తున్నారు.సదరు రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ మండల రెవెన్యూ డిప్యూటీ తహశీల్దారు కిశోర్ మాచర్ల గగన్‌రెడ్డి పేరున ఈ నెల 4,6,7 తేదీలలో గుంటల లెక్కన పలు మార్లు రిజిస్ట్రేషన్లు చేశారు.ఈ నెల 10వతేదీన ఓరైతు బ్యాంకులో రుణాలుతీసుకునేందుకు ఆన్‌లైన్‌లో సర్వే నెంబర్ 496లోని భూమిని పరిశీలించగా,ఇట్టి భూమి మాచర్ల గగన్‌రెడ్డి పేరున కనిపించడంతో కంగుతిని,మిగతా రైతులతో కలిసి మండల తహశీల్దారు కార్యాలయానికి వెళ్లి రికార్డులు పరిశీలించగా,ఉప తహశీల్దారు కిశోర్ గగన్‌రెడ్డి పేరున రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించారు.అదే సమయంలో బాదిత రైతులు కార్యాలయం ముందు ఆందోళనలు చేయడంతో ఉగాది తర్వాత ఉప తహశీల్దారు తిరిగి రైతుల పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. తొలుత రిజిస్ట్రేషన్ చేయించుకున్న గగన్‌రెడ్డి మిగతారైతులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా,పోలీసు అధికారులు ఏకపక్షంగా బాదిత రైతులపైనే కేసులు పెడుతామనడం మంచి పద్దతి కాదన్నారు.

# రెండు మండలాలను ప్రకటిస్తే.. రెండు కోట్లు ఇస్తా

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

### మొగిలిగిద్దను మండలాన్ని చేయకపోతే ప్రజలు క్షమించరు

### చించోడ్‌ను సైతం మండలం చేయాలి

### ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణంపై ఎమ్మెల్సీ సంచలన వ్యాఖ్యలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 29 :** షాద్‌నగర్ నియోజకవర్గంలో మొగలిగిద్ద, చించోడ్ గ్రామాలను మండలాలుగా చేయకపోతే ప్రజలు, చరిత్ర రెండు క్షమించవని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మొగిలిగిద్ద గ్రామస్తులతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో మొగిలిగిద్ద గ్రామాన్ని మండలంగా మార్చాలని చేసిన ఉద్యమాల్లో ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారని గుర్తు చేశారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మండల ఏర్పాటు వ్యవహారాన్ని ఎందుకు నాన్చుతున్నారని, మండలాలు ఏమైనా అబ్బసొత్తా అని నిలదీశారని, ఈనాడు ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకరే ఉండడంతో మొగిలిగిద్ద గ్రామాన్ని మండలంగా ముఖ్యమంత్రితో ప్రకటింపజేయాలని డిమాండ్ చేశారు. మొగిలిగిద్దతో పాటు చించోడ్ గ్రామాన్ని సైతం మండలంగా ప్రకటించాలని నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. గత పదేళ్ళు మండలం చేయకపోవడాన్ని బీఆర్ఎస్ తప్పిదంగా చెప్పిన ఎమ్మెల్యే శంకర్ ఇప్పుడు అధికారంలో ఉన్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగిలిగిద్దకు వస్తున్న క్రమంలో మండలాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రావడం శుభపరిణామమని, దీనిని తాను స్వాగతిస్తున్నానని అన్నారు. 150 ఏళ్ళ చరిత్ర గల ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం కోసం ముఖ్యమంత్రి గ్రామానికే స్వయంగా వస్తున్నందుకు చించోడ్, మొగిలిగిద్దలను మండలాలు చేయాలని కోరారు. ఈసందర్భంగా గత ఉద్యమంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడిన మీడియా క్లిప్‌లను విలేఖరుల సమావేశంలో విడుదల చేశారు. ఆనాడు శంకర్ ఒత్తిడితో స్థానిక ప్రజా ప్రతినిధులు మండలం కోసం తమ పదవులకు రాజీనామాలు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ప్రజల చిరకాల వాంఛను దృష్టిలో పెట్టుకొని మండలాలుగా ప్రకటిస్తే.. రెండు మండలాలకు రెండు కోట్ల రూపాయలను చెక్కులను ముఖ్యమంత్రికి ఇస్తాననంటూ ప్రభుత్వానికి బంఫర్ ఆఫర్ ఇచ్చారు.

**కళాశాల పేరుతో వ్యాపారం..**

షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సొంత నిర్మాణం పేరిట కాంగ్రెస్ వ్యాపారం చేస్తుందంటూ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విలేఖరుల సమావేశం సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కళాశాల నిర్మాణానికి ఎన్ని కోట్లు ఖర్చు అవుతాయి..? ఎంత మంది చందాలు ఇస్తున్నారు...? లక్షల్లో చందాలు ఇస్తున్నవారు ఏం ఆశించి ఇస్తున్నారు..?



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

దీనికి లెక్క పత్రం ఏముంటందని, జీఎస్టీ కూడా కట్టే అవసరం ఉండదని, కళాశాల నిర్మాణం పేరిట ఎమ్మెల్యే శంకర్ వ్యాపారం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం వద్ద నిధులు లేవా అని ప్రశ్నించారు. ప్రభుత్వ నిధులతో కట్టలేని దీనస్థితిలో ఉన్న ప్రభుత్వ తీరు సిగ్గుచేటన్నారు. వివాదాస్పద స్వస్తిక్, సౌత్ గ్లాస్ లాంటి పరిశ్రమల యాజమాన్యం లక్షలాది రూపాయలు విరాళం ఇస్తున్న దానివెనక మతలబు ఏమిటని ప్రశ్నించారు. ఎవరి లాభం ఏం లేకపోతే సొంతంగా ఎమ్మెల్యే శంకర్ చందాలు వసూళ్ళు చేస్తారా అని అనుమానం వ్యక్తం చేశారు. కళాశాల నిర్మాణానికి తాను వ్యతిరేకం కాదని, లక్షల్లో వసూళ్ళవుతున్న చందాల దందాకు తాను వ్యతిరేకమన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించలేని దౌర్భాగ్యస్థితి ఉన్నప్పుడు అందరి వద్ద చందాలు, విరాళాలు తీసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. విరాళాలు ఇస్తున్న వారి ప్రాంతాల్లో సమస్యలు లేవా అని ప్రశ్నించారు. సౌత్ గ్లాస్ పరిశ్రమలో కార్మికులు చనిపోతే ప్రభుత్వం నుండి ఎంత పరిహారం ఇప్పించారని ప్రశ్నించారు. కళాశాల నిర్మాణం వెనక అక్రమాలు జరుగుతున్న నవీన్ కుమార్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేశారు. ఒకవేళ కళాశాలకు తాను కూడా చందా ఇవ్వదల్చుకుంటే వస్తు రూపంలో ఇస్తానని, లక్షలకు లక్షలు డబ్బులు ఇవ్వనని అన్నారు.

**మండలం ప్రకటించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి..**

మొగిలిగిద్దను మండలంగా ప్రకటించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, మొగిలిగిద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాధాకృష్ణ, గుట్ట రాజు తదితరులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నెల 31న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగిలిగిద్ద వస్తున్నారని, మండలాన్ని ప్రకటించకపోతే పరిణామాలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఎన్నోఏళ్ళుగా మొగిలిగిద్దను మండలం చేయాలన్న ఆకాంక్షతో ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఆనాడు ఎమ్మెల్యే శంకర్ వెంట తాము పోరాటాల్లో పాల్గొన్నామని, ఆయన కోసమే అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశామని గుర్తు చేశారు.

## చిల్లర చేష్టలు మానుకోండి

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులకు హితవు

### మొగిలిగిద్ద గ్రామ కాంగ్రెస్ నాయకుల సమావేశం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 29 :** 150 ఏళ్ళ చరిత్ర గల మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తుంటే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని, చిల్లర చేష్టలు చేస్తూ.. గ్రామాన్ని అబాసుపాలు చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ నాయకులు చిల్లర వేశాలు మానుకోవాలని మొగిలిగిద్దగ్రామ కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీలు శ్రీశైలం, లింగం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంబటి రాజు తదితరులు విమర్శించారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మొగిలిగిద్దలో గ్రామ, విద్యాభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను రాజకీయంగా విమర్శలు చేస్తూ.. గ్రామ ఐక్యతను దెదెబ్బతీస్తున్నారని విమర్శించారు. రాజకీయం తెలియని చిన్న పిల్లాడిని పట్టుకొని గ్రామంలో చిచ్చురేపేందుకు నవీన్ కుమార్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని వారు ఆరోపించారు. పిల్లాడి మాటలు నమ్మి నవీన్ కుమార్ రెడ్డి తన హోదాకు తగ్గట్టు ప్రవర్తించడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగిలిగిద్దకు వస్తుంటే సంతోషించాల్సింది పోయి గ్రామ అభివృద్ధికి సహకరించాల్సిన సమయంలో చిల్లర మాటలు మాట్లాడడం భావ్యం కాదన్నారు. గత ప్రభుత్వం మొగిలిగిద్ద గ్రామం అభివృద్ధి జరగకుండా కుట్ర చేసిన విషయాన్ని ఎమ్మెల్సీ నవీన్ గుర్తించాలన్నారు. ఎమ్మెల్యేగా అంజయ్య ఉన్న సమయంలో మొగిలిగిద్ద అభివృద్ధిని నాశనం చేసిందేవారన్నారు. రాజకీయాలకు అతీతంగా వ్యవహిస్తూ గ్రామ అభివృద్ధి, మొగిలిగిద్ద చరిత్రకు పాటుపడుతున్న ఎమ్మెల్యే శంకర్‌పై చేసే నీచరాజకీయాలు సరికావన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మొగిలిగిద్ద గ్రామ నాయకులు

మొగిలిగిద్ద గ్రామాన్ని దత్తత తీసుకున్నబీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మండలం ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. మండలం కోసం ప్రజలు అంజయ్య కాళ్ళపై పడి ప్రాదేయపడ్డ పట్టించుకోలేదని విమర్శించారు. నియోజకవర్గంలో జరిగిన మండలాల ఏర్పాటు అశాస్త్రీయంగా జరిగిందని గుర్తు చేశారు. వారు చేసిన తప్పులను మాట్లాడకుండా గ్రామాభివృద్ధి కోసం కష్టపడుతున్న వారిని విమర్శించడం సభ్యత కాదన్నారు. గ్రామ అభివృద్ధి జరుగుతుంటే బీఆర్ఎస్ నాయకులకు, ఎమ్మెల్సీకి ఎందుకు ఇంత కడుపుమంట అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ హయాంలోనే మొగిలిగిద్దను మండలంగా సాదిస్తామని బీఆర్ఎస్ నాయకులు నోరుమూసుకోవాలని హెచ్చరించారు. గ్రామాభివృద్ధి విషయంలో రాజకీయ జ్యోకం చేసుకుంటే ప్రజలు తిరగబడుతారని హెచ్చరించారు. మొగిలిగిద్దలో చిచ్చుపెడుతున్న బచ్చాగాళ్ళకు తగిన గుణపాఠం చెబుతామని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇతర పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ విలేఖరుల సమావేశంలో రహూఫ్, బాలుగౌడ్, బబ్లు, మాలిక్, ఈగ మల్లేష్, పటాన్‌పాషా, భరత్, షబ్బీర్, సత్యనారాయణ, మల్లేష్, రవి, వెంకటేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నుండి కాపాడండి మహాప్రభు

### కొత్తూర్ తండాలో వీధి కుక్కల స్వైర్య విహారం లేగదూడ మృతి

**కొత్తూర్, జనవరి 29, ప్రభాతవార్త :** వీధి కుక్కల దాడిలలో లేగ దూడ మృతి దిక్కుతోచని స్థితిలో బాధితులు. కొత్తూర్ పురపాలిక పరిధిలోని కొత్తూర్ తండాలో మంగళవారం అర్థరాత్రి వీధి కుక్కల దాడిలో ఒక లేగదూడ మృతి చెందింది. బాధితుడు సోమ్లానాయక్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ తాండ పక్కన వెంచర్‌లో కుక్కలు విపరీతంగా మందలు మందలుగా పెరిగిపోయాయి.దారులల్లో తిరగాలంటే మనుషులు కూడా భయపడాల్సిందే. కుక్కల వల్ల కొత్తూర్ తండాలో చాలా మందిని చిన్నచిన్న లేగదూడలను కుక్కలు చంపితింటున్నాయి. ఇలా ప్రతి రెండు,మూడు రోజులకు ఒకసారి ఏదో ఒకచోట జరుగుతునే ఉన్నాయి. ఒక్కరి వద్ద రెండు నెలలో మూడు లేగ దూడలను చంపి తినేశాయి. దీంతో పాలిచ్చే ఆవులు లేగదూడలు చనిపోవడంతో పాలు మొత్తం ఇవ్వకుండా అవి కూడా రోగాల బారినపడుతున్నాయి. దీంతో మేము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కుక్కల వల్ల చిన్నచిన్న జంతువులకి కాకుండా మనుషులకి కూడా ప్రమాదం పొంచి ఉందని తండావాసులు వాపోతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టి మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించడం అందరి బాధ్యత

### -జిల్లా రవాణాశాఖ అధికారి వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా రవాణాశాఖ అధికారి వెంకట్‌రెడ్డి

**వికారాబాద్,జనవరి 29, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలు నివారించడం అందరి బాద్యత అని జిల్లా రవాణాశాఖ అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వికారాబాద్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో రోడ్డు ప్రమాదాల బారిన పడి సంవత్సరానికి దాదాపు 2 లక్షల మంది ప్రాణాల్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీని ప్రభావం ఆయా కుటుంబాల పైనే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ఎంతో ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రమాదాలు ఎప్పుడైనా ఎవరికైనా జరగవచ్చు. నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని సూచించారు. ముఖ్యంగా ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ వాహనదారులు కచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఎంవీఐ జోసెఫ్, ఎఎంవీఐ కిషోర్, సిబ్బంది రజని, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ యాదవ్, కానిస్టేబుల్స్ రాఘవేంద్ర ,ప్రియాంక గౌడ్, రవాణా శాఖ మినిస్ట్రియల్ స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపి మండల అధ్యక్షుడిగా రాజు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 29,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల బీజేపి మండల అధ్యక్షుడిగా ఎదిర గ్రామానికి చెందిన గడ్డమీది రాజును ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు తెలిపారు. బుధవారం బీజెపి జిల్లా ఎన్నికల అధికారి ఎడ్ల అశోక్‌రెడ్డి నియమక పత్రాన్ని అందజేసినట్లు ఆయన పెర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకంతో మండల బాధ్యతలు అప్ప జెప్పినందుకు పార్టీ పెద్దలకు రుణపడి ఉంటానని అన్నారు. మండలంలో పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తానని ఆయన పెర్కొన్నారు.

## గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి: ఎంపీడీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నర్సి ములు

**ధారూరు,జనవరి 29, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో నరసింహులు, ఎంపిఒ సఫీ ఉల్లా ఖాన్ సూచించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ, వేసవికాలంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. పనిచేయని బోరు మోటార్లకు మరమ్మతులు చేయించాలన్నారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా నీటిని అందించాలని, ఒకవేళ ఎండిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటి సంరక్షించాలన్నారు.సమావేశంలో ఈసీ (ఏపీవో) రమేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీస్‌కు వెళుతున్నానని చెప్పి యువకుడు అదృశ్యం

**పెద్దేముల్, జనవరి 29, ప్రభాతవార్త:** ఆఫీస్‌కు వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన 28 సంవత్సరాల వయసు కల హరిజన్ నరేష్ తాండూరులోని సాక్ష్యం గ్రామ్ ఫైనాన్స్‌లో గత పది నెలలుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 27న ఉదయం 10 గంటలకు ఆఫీస్‌లో మీటింగ్ ఉందని చెప్పి నరేష్ ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. ఆదే రోజు సాయంత్రం నీ కొడుకు నరేష్ ఉన్నాడా, ఆఫీస్‌కు రాలేదని అంతెగాకుండా కలెక్షన్ డబ్బులు రూ. 10 వేలు తీసుకొని వెళ్ళినాడని మేనేజర్ నరేష్ తండ్రి రాములుకు చెప్పడంతో అందరు కంగుతున్నారు. నరేష్ తండ్రి రాములు పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.. యంపిడిఓ

**దోమ.జనవరి 29 ప్రభాతవార్త.** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని దోమ మండల పరిషత్ అభివృద్ది అదికారి మహేశ్‌బాబు అన్నారు.బుధవారం నాడు మండల పరిదిలోని బాస్పలి గ్రామములోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.ఈ సందర్బముగ పాఠశాలలోని తరగతి గదులను,వంటగదులను,విద్యార్థులకు అందించే వంట సామాగ్రిలను పరిశీలించారు.




రోడ్డు భద్రత నియామలపై అవగాహనకల్పిస్తున్న ఎంవిఐ మున్ని

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

### - ఇబ్రహీంపట్నం ఎంవిఐ మున్ని

**ఇబ్రహీంపట్నం, జనవరి 29, ప్రభాతవార్త :** రోడ్డు భద్రల నిబంధనలు ప్రతిఒక్కరు పాటించి ప్రమాదాలను నివారించాలని ఇబ్రహీంపట్నం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మున్ని అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నియమాలు, ప్రమాదాల నివారణపై బుధవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జాతీయ సేవా పథకం విభాగం, రవాణ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మున్ని మాట్లాడుతూ..ప్రజలకు, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం, ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం రోడ్డు భద్రత నిభందనలు పాటిస్తానని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎంవిఐ అనూష, రాఘవేందర్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు, వైస్ ఛైర్‌పర్సన్ బర్ల మంగజగదీశ్వర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.సురేశ్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్.చింతల రాకేశ్ భవాని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నీతిమాలిన చర్యలు మానుకో..

### కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి హెచ్చరిక

### పేద విద్యార్థుల భవిష్యత్తుకు ఎమ్మెల్యే శంకర్ కృషి

### నవీన్ కుమార్ రెడ్డి తీరుపై ధ్వజం



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంది తిరుపతిరెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 29 :** మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి నీతిమాలిన చర్యలు మానుకోవాలని, షాద్‌నగర్ ఎమ్మెల్సీ వీర్లపల్లి శంకర్‌ను విమర్శించే అర్హత నవీన్ రెడ్డికి లేదని షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రాతి బాలరాజ్‌గౌడ్‌లు హెచ్చరించారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. తాను చదువుకున్న కళాశాలను శిథిలావస్థలో చూసి ఎంతో సహృదయంతో ముందుకు వచ్చి ఎమ్మెల్యే శంకర్ అత్యాధునిక ప్రభుత్వ కళాశాల భవనాన్ని నిర్మిస్తుంటే ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక కడుపుమంటతో మాట్లాడుతున్నారని విమర్శించారు. నీతిమాలిన పనులు, పలికిమాలిన చేష్టలు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి అలవాటని వారు ధ్వజమెత్తారు. ఒక గొప్ప ఆశయంతో ఈ ప్రాంతంలో నిరుపేద విద్యార్థులకు మంచి విద్యను అందించడానికి గొప్ప మౌళిక సదుపాయాలు ఈ ప్రాంత ప్రజల సహకారంతో నిర్మిస్తుంటే.. సహకరించాల్సింది పోయి ఎమ్మెల్యేపై నిందలు వేయడం తగదని హితవు పలికారు. నవీన్ కుమార్ రెడ్డి సొంత గ్రామంలో పేదల భూములను, ఆస్తులను ఖాజేసి ఎంతో మంది రైతుల మృతికి కారణమైన నవీన్ కుమార్ రెడ్డి గురించి సమాజంలో అందరికి తెలుసునన్నారు. నిరుపేదలకు బిల్డింగ్ కట్టి ఇవ్వడం ఎమ్మెల్యే బిల్డప్ కాదని, అది ఎమ్మెల్యే గొప్పతనం అని అన్నారు. శిథిలావస్థలో ఉన్న కళాశాలకు కాస్త సున్నం కూడా వేయించలేని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అభివృద్ధి పనులు చేసే ఎమ్మెల్యే శంకర్‌ను విమర్శించడం విచిత్రంగా ఉందన్నారు. ఒక పూర్వ విద్యార్థిగా ఎమ్మెల్యే శంకర్ తాను చదువుకున్న కళాశాలను ఎమ్మెల్యే హోదాలో నిర్మిస్తే తప్పేంటని ప్రశ్నించారు. ప్రజలు ఇచ్చే విరాళాలకు ప్రతిపైసాకు లెక్క ఉందని చెప్పారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రాతి బాల్‌రాజ్ గౌడ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ నవాన్ కుమార్ రెడ్డి మండలాల ఏర్పాటు విషయంలో నీతిమాలిన రాజకీయం చేస్తూన్నరని విమర్శించారు. ఇటీవల శాసనమండలిలో మొగిలిగిద్ద మండల అంశాన్ని ప్రస్తావించిన నవీన్ కుమార్ రెడ్డి ఎందుకు చించోడు గురించి మాట్లాడలేదని నిలదీశారు. కేవలం రాజకీయం కోసం మొగిలిగిద్ద మండల అంశాన్ని తనకు అనుకూలంగా మలుచుకుంటున్నారని విమర్శించారు. తాను ఇస్తానన్న రెండు కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన చౌదరిగూడ, నందిగామ మండలాలకు నిజాయితీ ఉంటే వెంటనే చెక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొగిలిగిద్ద గ్రామాన్ని దత్తత తీసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గ్రామాన్ని మండలం చేయుండా అన్యాయం చేసిన విషయం ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మాజీ ఎమ్మెల్యే అంజయ్యను నిలదీయాలని డిమాండ్ చేశారు. మరో పార్టీకి మరో న్యాయమా అని బాలరాజు గౌడ్ నిలదీశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ముబారక్ అలీఖాన్, వీర్లపల్లి మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫరూఖ్‌నగర్ బీసీ మహాసభ అధ్యక్షుడి ఎంపిక



నూతనంగా ఎన్నుకున్నవారికి నియామకపత్రం అందజేస్తున్న బీసీ మహాసభ సభ్యులు

**షాద్‌నగర్ రూరల్, జనవరి 29, (ప్రభాత వార్త) :** బీసీ మహాసభ ఫరూఖ్‌నగర్ అధ్యక్షుడిగా మేకల వెంకటేష్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ అధ్యక్షుడు క్యాసెట్ శ్రీనివాసులు, యువత విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌వర్మల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం షాద్‌నగర్‌పట్టణంలో బీసీ మహాసభ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ అధ్యక్షులుగా మేకల వెంకటేష్‌ను, షాద్‌నగర్ నియోజకవర్గ యువత విభాగం అధ్యక్షులుగా పాలాది శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం నూతన అధ్యక్షులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్‌కుమార్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడిచెర్ల యాదయ్య, జిల్లా కార్యదర్శి మాధవాచారి, యువత విభాగం ఉపాధ్యక్షులు మంగ ఆశోక్, ప్రవీణ్‌గౌడ్, వాటర్ రాజు, వెంకటేష్‌ముదిరాజ్, నవీన్, పాలాది హరికృష్ణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు గ్రామ యువకులు అల్పాహారం

**దోమ.జనవరి 29 ప్రభాతవార్త.** తెలంగాణ ప్రభుత్వంలోని ప్రభుత్వపాఠశాలలో చదివే విద్యార్థులు 10వ తరగతిలో మంచి ఫలితాలు సాదించాలనే ఉద్దేశం విద్యార్థులకు అల్పహారం అందించేందుకు గ్రామయువకులు ముందుకు వచ్చారు. ఈ సంఘటన మండల పరిదిలోని బొంపల్లి గ్రామములో చోటుచేసుకుంది.గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే 10 తరగతి విద్యార్థులు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుంది. పాఠశాల బొంపల్లికి చుట్టూ ఉన్న వివిధ గ్రామల నుంచి విద్యార్థులు వస్తున్నారు.విద్యార్థుల ఆకలి తిర్చుటకు ఉదయం, సాయంత్రం పరీక్షలు పూర్తయ్యే వరకు అల్పాహారం అందించుటకు బొంపల్లి గ్రామయువకులు అంతిరెడ్డి,ముద్దం బాలరాజు,గుడిసె రాములు,కుర్వ రమేష్ కూమర్, సంద భీమయ్య,అప్పగాళ్ల రమేష్,ఇంత్యాజ్,సి.భాస్కర్ ముందుకు వచ్చి ఆల్పాహారం అందిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.వెంకట్, (ఎంయిఓ), నరేందర్ తెలుగుఉపాద్యాయులు,యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.